ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక


## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 282 | పేజీలు: 6 | వెల: రూ.3/- | బుధవారం, జనవరి 21, 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి




ఫ్యూచర్ సిటీ కోసం తెలంగాణ ప్రభుత్వంతో

# చేతులు కలిపిన యూఏఈ

**రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందాన్ని కలిసిన యూఏఈ మంత్రి**

**ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లడానికి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలన్న మంత్రి**

**తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాన్ని వివరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, జనవరి 20 (ప్రభాత ఉదయం)

భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణతో భాగస్వామ్యం కుదుర్చుకోనున్నట్లు తెలిపింది.దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్ బిన్ తౌక్ అల్ మర్రీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందాన్ని కలిశారు.ఈ సందర్భంగా మంత్రి మర్రీ మాట్లాడుతూ, తెలంగాణతో కలిసి పనిచేయడానికి సంతోషంగా ఉన్నామని ..మిగతా 2లో

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో

# నాకేం సంబంధం

**ఏడు గంటల విచారణ అనంతరం హరీశ్ రావు**

**దమ్ముంటే ఈరోజు విచారణకు సంబంధించిన వీడియోలు విడుదల చేయాలని సవాల్**

**ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో తనకేం సంబంధమని ప్రశ్న**

**అప్పుడు నేను హోంమంత్రిగా పని చేశానా అని నిలదీత**

హైదరాబాద్, జనవరి 20 (ప్రభాత ఉదయం)

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తనను ప్రశ్నించడం కాదని, తానే సిట్‌కు వంద ప్రశ్నలు వేశానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. దమ్ముంటే ఈరోజు విచారణకు సంబంధించిన వీడియోలను విడుదల చేయాలని ఆయన సవాల్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో తనకు సంబంధం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తాను హోంమంత్రిగా ఎప్పుడైనా పని చేశానా అని వ్యాఖ్యానించారు. నాటి డీజీపీ, చీఫ్ ఇంటెలిజెన్స్‌ను కూడా విచారణకు పిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీశ్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు దాదాపు ఏడు గంటల పాటు విచారించారు. అనంతరం ఆయన బీఆర్ఎస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నోటీసులు, విచారణలు బీఆర్ఎస్‌ను భయపెట్టలేవని ఆయన అన్నారు. రేపు ప్రజా కోర్టులో కాంగ్రెస్ సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల గురించి మంత్రులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

అరెస్టులు తమకు కొత్తేమీ కాదని ఆయన అన్నారు. ముగ్గురు అధికారులతో కూడిన సిట్ దర్యాప్తు బృందం తనను ప్రశ్నించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజాయతీపరుడైతే ఈ అంశంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిరికిపందలా పోలీసులను వెనుకబెట్టుకుని కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. చట్టంపై తమకు గౌరవం ఉందని, సిట్ అధికారులు ఎన్నిసార్లు పిలిచినా విచారణకు హాజరవుతానని ..మిగతా 2లో




# గ్రీన్‌లాండ్ స్వాధీనం విషయంలో ట్రంప్ దూకుడు

**యుద్ధ విమానం మొహరించేందుకు సిద్ధమైన అమెరికా**

**తాజా పరిణ్మామాలతో సర్వత్రా ఆందోళన**

వాషింగ్టన్,జనవరి 20 (ప్రభాత ఉదయం)

గ్రీన్‌లాండ్ స్వాధీనం విషయంలో అమెరికా దూకుడుగా వ్యవహరిస్తోంది. తాజాగా ఆ ద్వీపంలోని కీలక సైనిక స్థావరం వద్ద యుద్ధ విమానాన్ని మోహరించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు నార్త్ అమెరికా ఏరోస్పేస్ డిఫెన్స్ కమాండ్ చేసిన ప్రకటన ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ పరిణామాలతో గ్రీన్‌లాండ్ భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది. ట్రంప్ ఏ క్షణాన ఏ ప్రకటన చేస్తారో, ఏ చర్యలు తీసుకుంటారోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.గ్రీన్‌లాండ్ స్వాధీనం చేసుకోవాలనే అమెరికా ఆశలను ..మిగతా 2లో



బిజెపి కొత్త సారథిగా

# నితిన్ నబిన్ సిన్హా

**పార్టీ కార్యాయలంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ**

**హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ**

**సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థానానికి ఎదగడం బిజెపిలోనే సాధ్యం**

**వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగ ప్రసంగం**

**నా బాస్ నితిన్ నబిన్ అంటూ మోడీ చమత్కారం**

2




వాహనదారులను చలాన్ల కోసం

# వేధించవద్దు

**ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు**

హైదరాబాద్,జనవరి 20 (ప్రభాత ఉదయం)

వాహన చలాన్లపై వాహనదారులను వేధింపులకు గురి చేయవద్దనిట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది. వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వసూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కాగా.. గత సంవత్సరం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది. కొద్దిరోజుల క్రితం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్-అలైవ్ పేరుతో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ..మిగతా 2లో

# సింగరేణి అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది సమాన వాటా



**నైనీ బ్లాక్ వివాదం మీడియాలో వచ్చిన తరవాతే రద్దు**

**ఈ వ్యవహారంపై సిబిఐ విచారణ చేయించాలి**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్**

న్యూఢిల్లీ,జనవరి 20 (ప్రభాత ఉదయం)

సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లది సమాన పాత్ర ఉందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగరేణిలోని నైని బ్లాక్ వివాదంపై సీబీఐ లేదంటే ఏదైనా సంస్థతో దర్యాప్తు జరపాలన్నారు. ఇది ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య జరిగిన గొడవల వలనే బయటకు వచ్చింది. మీడియాలో వచ్చిన తర్వాతే నైని బ్లాక్ టెండర్లు రద్దు చేశారు. అంతకు ముందు టెండర్లు ఎందుకు రద్దు చేయలేదో భట్టి బయట పెట్టాలని ఆయన అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. నైని బ్లాక్ వ్యవహారంలో పారదర్శకత లేదు. సింగరేణి ..మిగతా 2లో

# ఇంటర్ విద్యార్థులకు ఉపశమనం

**ఐదు నిముషాల ఆలస్యానికి బోర్డు ఆమోదం**




హైదరాబాద్,జనవరి 20 (ప్రభాత ఉదయం)

ఇంటర్ వార్షిక పరీక్షలకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతించాలని ఇంటర్‌బోర్డు నిర్ణయించింది. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతించాలని నిర్ణయం తీసుకున్నది. ఇదే నిబంధన నిరుడు అమలుకాగా, ఈసారి అమలు చేయనున్నారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ వార్షిక పరీక్షలు జరుగనున్నాయి. 9లక్షలకు పైగా విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. ఇంటర్ ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ ..మిగతా 2లో

# ఇడి దూకుడు

**శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసు**

**మూడు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు**



2

# సింగరేణి అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది సమాన వాటా



**మొదటి పేజీ తరువాయి...**

అవినీతిలో బీఆర్ఎస్ పాత్ర ఉంది. రాష్ట్రమంతా నైని కోల్ బ్లాక్ గురించి మాట్లాడుతున్నారు. సింగరేణిలో ఎప్పుడూ కూడా రాష్ట్ర ప్రభుత్వం వాటా అధికంగా ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి లాభాల్లో ఉంది. నైని కోల్ బ్లాక్ అంశంతో సీఎం, డిప్యూటీ సీఎం మధ్య వివాదాలు బయటపడ్డాయి. మంత్రులు బంధువులకు కోల్ బ్లాక్ కేటాయించే ప్రయత్నం చేశారు. కిషన్ రెడ్డికి లేఖ రాసే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదు. బీఆర్ఎస్ సుద్ద పూసేమీ కాదు. నైని బ్లాక్‌లో ఎవరికి ఎంత ముట్టిందో చెప్పాలి. సింగరేణిలో కమిషన్ కింద కోట్లు సంపాదిస్తున్నారని రామచంద్రరావు తెలిపారు. కాంగ్రెస్ మంత్రుల మధ్య తగాదాలు అవుతున్నాయి. వారి వారి బంధువులకు కాంట్రాక్టులకు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్‌లో ఆస్తుల పంచాయతీ నడుస్తోంది. హరీష్ రావుకు ఒకటే చెప్తున్నా.. సుద్దపూస మాటలు మాట్లాడొద్దు. రాష్ట్రాన్ని మొదట భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్.. దాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోంది. సింగరేణి ఉద్యోగులకు, ప్రజలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి. స్టేట్ గవర్నమెంట్‌లో సిట్, ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఉన్నాయి. వాటితో కూడా విచారణ జరిపించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల అవినీతి, ప్రస్తుత రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై కూడా అవినీతి విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం మొత్తం రూ .లక్ష 30 వేల కోట్లు ఖర్చు చేశారు . కాళేశ్వరం ఏ:ఓ గా మారిందని మేము కూడా చెప్పాం. ఫోన్ ట్యాపింగ్ కేసు రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ కేసులో చాలా మంది అధికారులను అరెస్ట్ చేసినా.. రాజకీయ నాయకులను మాత్రం అరెస్ట్ చేయలేదు. ఇంకా ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ మాత్రమే చేస్తున్నారు. హరీష్ రావును సిట్ ఎందుకు పిలవలేదు. వారి ప్రభుత్వంలోనే ఫోన్ ట్యాపింగ్ చేశారు. సీబీఐని రాష్ట్రంలోకి రానివ్వమని బీఆర్ఎస్ గతంలో జీవో తెచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా ఆ జీవోను ఇంకా ఎత్తివేయలేదు. ఈడీకి ఎలాంటి అనుమతి అవసరం లేదు.. వాళ్ళు విచారణ చేయొచ్చని రామచంద్రరావు పేర్కొన్నారు. తెలంగాణలో సింగరేణి సంస్థను గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన సొంత ఆస్తిలా వాడుకుందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని బీజేపీ నేత రామచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై స్పందిస్తూ, కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు 'షాడో బాక్సింగ్' చేస్తున్నాయని రామచందర్ రావు ఆరోపించారు. రెండేళ్ల నుంచి విచారణ జరుగుతున్నా, కేవలం అధికారులనే అరెస్ట్ చేస్తూ రాజకీయ నాయకులను ఎందుకు కాపాడుతున్నారని ఆయన ప్రశ్నించారు. మునుగోడు ఎన్నికల సమయంలో బీజేపీని ఓడించేందుకే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని, దీని వెనుక ఉన్న అసలైన సూత్రధారులను బయటకు తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై కేంద్ర సంస్థలు ఎందుకు వేగంగా స్పందించడం లేదన్న ప్రశ్నకు ఆయన సాంకేతిక కారణాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలకు సహకరించకపోవడం వల్లే విచారణలో జాప్యం జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగా, పశ్చిమ బెంగాల్ తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 'డబుల్ ఇంజన్ సర్కార్' ఉంటేనే అభివృద్ధి సాధ్యమని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీలో ఎటువంటి విబేధాలు లేవని, 'టీమ్ బీజేపీ తెలంగాణ'గా తామంతా ఐక్యంగా ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు.

# బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా





**పార్టీ కార్యాయలంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ**

**హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ**

**సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థానానికి ఎదగడం బిజెపిలోనే సాధ్యం**

**వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగ ప్రసంగం**

**నా బాస్ నితిన్ నబిన్ అంటూ మోడీ చమత్కారం**

**న్యూఢిల్లీ,జనవరి 20 (ప్రభాత ఉదయం)**

భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ తదితరులు హాజరయ్యారు. నితిన్ నబిన్ ఎన్నికైనట్లు పత్రాన్ని డాక్టర్ కె.లక్ష్మణ్ అందచేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. భారత్ మాతాకీ జై అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ఆయన.. 'ముందుగా మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక సాధారణ కార్యకర్తనైన నన్ను పార్టీలోనే అత్యంత ఉన్నతమైన పదవికి చేరేలా చేశారు. నేను మీకు తలవంచి నమస్కరిస్తున్నాను' అని అన్నారు.జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా.. ప్రధాని మోదీపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిరంతరంగా దేశం కోసం పాటుపడుతున్న తీరును సాధారణ కార్యకర్తలమైన తాము గమనిస్తూనే ఉన్నామన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోదీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్‌కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు. ప్రజల ఎమోషన్స్‌తో కనెక్ట్ అయ్యే వారే గొప్ప నాయకులు అవుతారని నాకు అప్పుడు అర్థమయింది' అని చెప్పారు. సందర్భంగా నితిన్ నబీన్ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రభుత్వం తిరుప్పరన్కుంద్రం కొండపై కార్తీగై దీపం పండుగ జరగకుండా ఆపడాన్ని ఆయన తప్పుబట్టారు. సోమనాథ్, రామ సేతు, ఇతర చిహ్నాల గురించి మాట్లాడితే ప్రతిపక్ష పార్టీలు అసహనానికి గురవుతాయని అన్నారు. రామసేతు లేదు అనే వారికి, కార్తీగై దీపం పండుగను అడ్డుకునే వారికి భారత రాజకీయాల్లో చోటులేదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నితిన్ నబీన్‌ను ప్రశంసించారు. ఇప్పుడు నబీన్ తనకు బాస్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. నబీన్ తనకు బాస్ అని, తాను సాధారణ పార్టీ కార్యకర్త అని వ్యాఖ్యానించారు. 'భాజపాలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. భాజపాలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్యయుతంగానే ఉంటాయి. దేశసేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. గతంలో ఆద్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించాం. అందరి కృషితోనే మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగింది. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది. భాజపా కార్యకర్తను అనిపించుకోవడమే నాకు గర్వకారణం. భాజపాలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతిఒక్క


కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారతాయి.. లక్ష్యం మారదు. నాయకత్వం మారినా.. మన గమ్యం మారదు. భాజపా చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని మోదీ అన్నారు.

45 ఏళ్ల నితిన్ నబీన్ కమల దళపతిగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. పార్టీ చరిత్రలోనే చిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ఆయన సాధించారు. ఉమ్మడి బిహార్ నుంచి పార్టీ అధ్యక్ష స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ నిలిచారు. ప్రమాణ కార్యక్రమానికి పలు రాష్ట్రాల నేతలు, ఎంపిలు, కేంద్రమంత్రులు హాజరయ్యారు.

# గ్రీన్‌లాండ్ స్వాధీనం విషయంలో ట్రంప్ దూకుడు

**మొదటి పేజీ తరువాయి...**

ఉద్దేశిస్తూ.. ఫ్రాన్స్ బహిరంగ విమర్శలు చేసింది. అమెరికా, కెనడా సంయుక్త రక్షణ సంస్థ అయిన 'నార్త్ అమెరికా ఏరోస్పేస్ డిఫెన్స్ కమాండ్' తాజాగా గ్రీన్‌లాండ్‌కు సంబంధించి తమ సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ చేసింది. త్వరలోనే తమ సైనిక విమానం పిటుఫిక్ స్పేస్ బేస్‌కు చేరుకుంటుందని అందులో వెల్లడించింది. ఈ ప్రాంతంలో రక్షణ కార్యకలాపాలకు సంబంధించిన తమ దీర్ఘకాల ప్రణాళికల్లో భాగంగా ఈ మోహరింపు చేపట్టనున్నట్లు పేర్కొంది. కెనడా, డెన్మార్క్ రాజ్యం సమన్వయంతో ఈ కార్యకలాపాలు జరగనున్నాయని, గ్రీన్‌లాండ్ ప్రభుత్వానికి దీని గురించి ముందుగానే సమాచారం అందించామని నోరాడ్ తెలిపింది. అయితే దీనిపై డెన్మార్క్ నుంచి ఇంతవరకూ ఎలాంటి స్పందన రాలేదు. అమెరికా దుందుడుకు చర్యల నేపథ్యంలో డెన్మార్క్ పెద్ద సంఖ్యలో అదనపు బలగాలను గ్రీన్‌లాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది. బలగాలు, సైనిక పరికరాలను మోసుకెళ్లిన అనేక విమానాలు సోమవారం గ్రీన్‌లాండ్‌కు చేరుకున్నాయని పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ ఎందుకు దృష్టిసారించారనే దానిపై అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. భవిష్యత్తులో రష్యా నుంచి వచ్చే ముప్పు నుంచి కాపాడుకోవడంలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీనిపై ఫ్రాన్స్ విదేశాంగ శాఖ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు చేసింది.



'ఏదోఒక రోజు మంటలు చెలరేగితే.. అగ్నిమాపక సిబ్బంది రావాల్సి ఉంటుంది. కాబట్టి ఇప్పుడే ఇంటిని తగలెట్టేయడం మంచిది. ఏదో ఒకరోజు కారుకు ప్రమాదం జరిగితే నష్టం వాటిల్లుతుంది. కాబట్టి ఇప్పుడే కారుకు యాక్సిడెంట్ చేయడం మంచిదని అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరింది. ఇక, గ్రీన్‌లాండ్ సాధించుకునేందుకు అగ్రరాజ్యం చేస్తున్న ప్రయత్నాలపై ఫ్రాన్స్ ఆర్థిక మంత్రి రోలాండ్ లెస్కూర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రయత్నాలు ఈయూ, అమెరికా మధ్య ఉన్న వాణిజ్య, ఆర్థిక సంబంధాలను ప్రమాదంలో పడేస్తాయని హెచ్చరించారు.



# ఇడి దూకుడు

**శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసు**

**మూడు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు**

**తిరువనంతపురం,జనవరి 20 (ప్రభాత ఉదయం)**

శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసుపై విచారణ జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. ఇటీవల సుప్రీం కూడా ఈ ఏసుపై సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ కేసు విచారణలో భాగంగా మంగళవారం మూడు రాష్ట్రాల్లోని 21 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేరళ, కర్ణాటక, తమిళనాడులలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావన్‌కోర్ దేవశ్వం బోర్డు మాజీ అధ్యక్షుడు పద్మకుమార్‌లకు సంబంధం ఉన్న ప్రాంతాల్లోను, వారి సన్నిహితులకు సంబంధించిన ఇళ్లల్లోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు ఈ కేసుపై కేరళ హైకోర్టు పర్యవేక్షణలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం కూడా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మరింత క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టడానికి బంగారు తాపడాల పునరుద్ధరణ పనుల్లో భాగమైన ఇతర అధికారులను కూడా విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఇటీవల అరెస్టైన టీడీబీ మాజీ అధ్యక్షులు ఎ.పద్మకుమార్, మాజీ సభ్యుడు కె.పి.శంకరదాస్‌ల హయాంలోనే ఈ అక్రమాలకు బీజం పడిందన్నారు. శబరిమల ఆలయంలో ఆన్-సైట్ తనిఖీ చేయాలని కేరళ హైకోర్టు ఇటీవల సిట్ అధికారులను ఆదేశించింది. మరోవైపు ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థకు బదిలీ చేయాలని భక్తులు, పలువురు అధికారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసులో ఆలయ ప్రధాన పూజారి సహా ఇప్పటివరకు 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు.




# ఫ్యూచర్ సిటీ కోసం తెలంగాణ ప్రభుత్వంతో చేతులు కలిపిన యూఏఈ

**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు. ఈ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకువెళ్లడానికి రెండు ప్రభుత్వాలు అధికారులతో ఒక ఉమ్మడి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతినిధి బృందం భారత్ ఫ్యూచర్ సిటీలో సహకారానికి గల అవకాశాలపై చర్చించింది. తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను యూఏఈ మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపడమే తమ లక్ష్యమని తెలిపారు. దేశంలోనే తొలి నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా 30,000 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్న భారత్ ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి అవకాశాలపై చర్చించారు. విద్య, ఆరోగ్యం, ఏఐ, పరిశ్రమలు, నివాసాలు, వినోద రంగాలకు ప్రత్యేక జోన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మారుబేని, సెమ్‌కార్ప్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలు ఇప్పటికే ఈ ప్రాజెక్టు కోసం చేతులు కలిపాయని అన్నారు. ఫ్యూచర్ సిటీలో జూను స్థాపించడం కోసం రిలయన్స్ గ్రూప్ వంతారాతో అవగాహన ఒప్పందం కుదిరిందని ముఖ్యమంత్రి వివరించారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో నాకేం సంబంధం

**మొదటి పేజీ తరువాయి...**

ఆయన అన్నారు. వారి కుంభకోణాలు, చీకటి రాజకీయాలను బయటపెడుతున్నామని తమపై కేసులు పెడుతున్నారని హరీశ్ ఆరోపించారు. మీ దోపిడీలను ప్రశ్నిస్తున్నామని, మాపై కేసులు పెడతారా అని నిలదీశారు. తమపై అన్నీ నిరాధార ఆరోపణలేనని, సొల్లు పురాణాలేనని విమర్శించారు. తనను అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాష వింటేనే రోత పుడుతోందని అన్నారు.

రేవంత్ రెడ్డిలా తమకు వెన్నుపోట్లు తెలియవని, పోరాటాలు మాత్రమే తెలుసని ఆయన అన్నారు. కేసీఆర్ తమకు నేర్పింది పోరాటమే అన్నారు. ఇప్పుడు తనకు సిట్ ద్వారా వచ్చిన నోటీసులు మీ పతనానికి నాంది అని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ధైర్యం ఉంటే తమను రాజకీయంగా ఎదుర్కోవాలని అన్నారు. మీ చిల్లర, బురద, కుట్ర, కుతంత్రాల రాజకీయాలు ఇక నడవవని అన్నారు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు విస్మరించారని ఆరోపించారు.

# వాహనదారులను చలాన్ల కోసం వేధించవద్దు

**మొదటి పేజీ తరువాయి...**

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులకు పోలీసులు చలానాలు వేయగానే.. వారి బ్యాంకు ఖాతా నుంచి ఆ మొత్తం ఆటోమెటిక్‌గా చెల్లింపు జరిగిపోయేలా సరికొత్త వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరముందని చెప్పారు.

# ఇంటర్ విద్యార్థులకు ఉపశమనం

**మొదటి పేజీ తరువాయి...**

ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ నెల 23న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్, 24న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు జరుగబోతున్నాయి. ఇవి ముగిసిన తర్వాత ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు ప్రాక్టికల్ పరీక్షలు రానున్నాయి.

# ఆటో స్ట్రైక్ పేరుతో హంగామా సృష్టించిన కొందరు ఆటో డ్రైవర్లు

ఆటో స్ట్రైక్ పేరుతో తమను ఆటోలో నుంచి దించివేయడం తో పోలీసులకు విన్నవించుకుంటున్న ఓ మహిళ





పీడీపీ చౌరస్తాలో ఆటో లను ఆపుతున్న కొందరు ఆటో డ్రైవర్లు



లవంతంగా ఆటో లను ఆపుతున్న వ్యక్తులు

**బుద్వేల్, జనవరి 20 (ప్రభాత ఉదయం)**

ఆటో స్ట్రైక్ పేరుతో కొందరు డ్రైవర్లు మంగళవారం పీడీపీ చౌరస్తాలో హంగామా సృష్టించారు. ఆటో యూనియన్ లు మంగళవారం సమ్మె చేయాలని ముందుగా అనుకున్నారు. అయితే అది వాయిదా పడింది. కేవలం నిరసన చేయాలని సీఐటీయూ నిర్ణయించింది. ఈ ప్రభావం నగరంలో ఎక్కడ ఎలాంటి ఆటో స్ట్రైక్ లేకపోయినప్పటికీ పీడీపీ చౌరస్థా లో కొందరు డ్రైవర్లు ఆటోలను ఆపడం తో అప్పటికి ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. తమ పిల్లలను హాస్పిటల్ కు తీసుకెళ్తున్న తల్లులను కూడా ఆటో లో నుంచి దించివేయడం తో పలువురు మహిళలు లబో దిబో మన్నా రు. పీడీపీ చౌరస్తాలో ఆటోల నుంచి తమను దించడం తో ఓ మహిళ అక్కడ విధుల్లో ఉన్న పోలీసుల వద్దకు వెళ్ళి మొరపెట్టుకుంది. వెంటనే అక్కడికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు వారిని చెదర గొట్టారు.



# ప్రజలకి ఇబ్బంది కలిగే విలీనం చేయవద్దు

## రాజేంద్రనగర్ అఖిలపక్ష కమిటీ సభ్యులు పోరెడ్డి ధర్మారెడ్డి

**రాజేంద్రనగర్,జనవరి20(ప్రభాత ఉదయం)**

ప్రజలకు ఇబ్బందులు కలిగే నిర్ణయాలు తీసుకోవద్దని రాజేంద్రనగర్ అఖిలపక్ష కమిటీ సభ్యులు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు. ప్రభుత్వాలు ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ప్రజాభిప్రాయ సేకరణ చేసిన తర్వాతనే ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలన్నారు. రాజేంద్రనగర్ ను ప్రజల అభీష్టాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం సైబరాబాద్‌లో విలీనం చేయాలని రాజేంద్రనగర్ అఖిలపక్ష కమిటీ సభ్యులు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు.ప్రజల కోరిక మేరకే సైబరాబాద్ లో విలీనం చేసి అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని అన్నారు.ఈ మేరకు మంగళవారం డైరీఫాం చౌరస్తా ఐబీ ప్యాలెస్ లో జేఏసీ (అఖిలపక్ష కమిటీ) ఆధ్వర్యంలో పోరెడ్డి ధర్మారెడ్డి నేతృత్వంలో "హైదరాబాద్ వద్దుఉసైబరాబాద్ ముద్దు"అనే నినాదంతో మౌన నిరసన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ...అత్తాపూర్,రాజేంద్రనగర్ సర్కిళ్లను హైదరాబాద్ కార్పొరేషన్‌లో విలీనం చేయకూడదని,సైబరాబాద్ కార్పొరేషన్‌లోనే కొనసాగించాలని ప్రజలు డిమాండ్ చేశారు.డివిజన్ల పునర్విభజనలో రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసారని




వివరించారు.హైదరాబాద్ కార్పొరేషన్ లో రాజేంద్రనగర్ అత్తాపూర్ సర్కిలను కలపడం ద్వారా అభివృద్ధి మొత్తం కుంటుపడిపోతుందన్నారు.ఇలా చేస్తే రాజేంద్రనగర్ అస్తిత్వం పూర్తిగా కోల్పోతుందన్నారు.కావున ప్రభుత్వం పునరాలోచించుకొని నిర్ణయం తీసుకోవాలన్నారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు.ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు నిరసనగా ఈ మౌన నిరసన చేపట్టామని నాయకులు తెలిపారు."ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా తీసుకునే ఏ నిర్ణయాన్నైనా జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని,అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు,తెలంగాణ జాగృతి చలసాని విష్ణుమూర్తి,సీపీఐ మండల కార్యదర్శి కె.నర్సింహారెడ్డి,సీపీఎం డివిజన్ కార్యదర్శి స్వామి,నాయకులు సుభాష్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి,ముక్రం ఖాన్,జరుద్దీన్,వెంకటేష్,సరికొండదుర్గేష్,బంగి శ్రీను,లక్ష్మమ్మ,కే.గిరిబాబు,నరేష్ ముదిరాజ్,సి.చిన్న,జీవన్దాస్,సూర్యం,రాజు గౌడ్,మహమ్మఇద్రిస్,మహాత్మ,ఆసీఫ్ యూత్ ప్రెసిడెంట్ నరేందర్,డాక్టర్ రవీందర్,దేవదాస్,శేఖర్,ఆదిత్య,జైహింద్ రెడ్డి,సదా,సుమన్,అనుదీప్, అజయ్,అశ్వక్,శ్రవణ్, అఖిరా,సలీం,ఖాజా,అన్వర్,సారంగపాణి, ప్రకాష్,జి సత్యం,సయ్యద్ కాజా,షఫీ,వాణి,నాగార్జున చారి,హుస్సేన్ సాబీర్,ఖలీల్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 24న బాలాపూర్‌లో 'ధర్మ రక్షణ సభ'

## జాగో హైదరాబాద్, ఛలో బాలాపూర్ ను విజయవంతం చేయాలి

### రాజేంద్రనగర్ ఉత్సవ సమితి కన్వీనర్ వై.శ్రీధర్

**రాజేంద్రనగర్,జనవరి20(ప్రభాత ఉదయం)**

ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో జాగో హైదరాబాద్, ఛలో బాలాపూర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ ఉత్సవ సమితి కన్వీనర్ వై.శ్రీధర్ అన్నారు.హైదర్ గూడ గాంధీ విగ్రహం వద్ద భాగ్యనగర్ ఉత్సవ సమితి చేపట్టిన జాగో హైదరాబాద్ చలో బాలాపూర్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఉత్సవ సమితి కన్వీనర్ వై.శ్రీధర్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శనివారం జరగబోయే ఛలో బాలాపూర్ కార్యక్రమానికి భారీ ఎత్తున తరలివెళ్లాలని కోరారు.గత కొంతకాలంగా హైదరాబాద్ నగర శివారు పరిసర ప్రాంతాల్లో బంగ్లాదేశ్,మయన్మార్ దేశాల నుంచి వచ్చిన



వారు చొరబడి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఇది చాప కింద నీరులా విస్తరిస్తోందని, భవిష్యత్తులో వీరి వల్ల ఉగ్ర ముప్పు పొంచి ఉండే అవకాశం ఉందని వారు హెచ్చరించారు.స్థానిక శాంతిభద్రతలకు విఘాతం కలగకముందే మేల్కొనాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు.బాలాపూర్ ఏరియాలో బంగ్లాదేశ్ రోహంగ్య చొరబటుదారులను అరెస్టు చేసి వెనక్కు పంపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రణభక్త సమాజం అధ్యక్షులు నరసింహ,చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి కొమురయ్య,కాడం సుధాకర్,విజయ్ కుమార్,జయనంద్ రెడ్డి,పుస్తకాల అశోక్,మ్యాడమ్ మధుసూదన్, సిద్దేశ్వర్,కిరణ్, కిట్టు,సహదేవరెడ్డి, వరద,రాజారెడ్డి,శ్రీరాములు,పెంటల శ్రీధర్ రెడ్డి,పి సుధాకర్ రెడ్డి,రాము,శివ,సోమారం సూరి,జనార్దన్ రెడ్డి,సుల్గే అశోక్,ఎల్.వెంకటేష్, జగన్,నరేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక తెలంగాణ కోసం కుటుంబాన్ని వదిలి పోరాటం చేసిన వీరవనిత కృష్ణవేణి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 20 ( ప్రభాత ఉదయం):-**

ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం తన కుటుంబాన్ని వదిలి ఉద్యమంలో పాల్గొన్న వీరవనిత డోలి కృష్ణవేణి అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ మలిదశ ఉద్యమకారురాలు డోలి కృష్ణవేణి ప్రథమ వర్ధంతి సభను అల్వాల్ ప్రధాన రహదారిపై ఉన్న వీరుల స్మారక శిబిరం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలు వచ్చి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ మలిదశ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించిన తెలంగాణ వీర వనిత హోలీ కృష్ణవేణి అన్నారు. తన కుటుంబాన్ని వదిలి ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి నడుము విధించిన వీరవనిత దూళీ కృష్ణవేణి అని ఆయన కొనియాడారు. అనంతరం పాటల సిడిని ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామని మాటిచ్చారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వారి ఫ్యామిలీ కి 250 గజాల స్థలం ఇచ్చి వారిని సత్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాసరెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, ఉద్యమ కారులు డోలి సుధీర్, పుట్నాల కృష్ణ, సురేందర్ రెడ్డి, రాపర్తి చంద్రశేఖర్, సి ఎల్ యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ, శ్రీధర్ గౌడ్, పవన్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



# తమను వెంటనే వెళ్లి పోవాలని అంటున్నారు హనుమాన్ నగర్ బస్తీ వాస్తులు ఆవేదన

**రాజేంద్రనగర్, జనవరి20 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హనుమాన్ నగర్ బస్తివాసులు కొందరు తమను ఖాళీ చేయమని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా తామ కుటుంబాలు నివసిస్తున్న కొందరు పోలీసులతో కలిసి దౌర్జన్యంగా తమ ఇళ్లను కూల్చి స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని దీంతో తాము జనవరి 9వ తేదీన హైకోర్టును ఆశ్రయించాల్సిన అవసరం వచ్చిందని హైకోర్టు వారు మూడు వారలు స్టేటస్ కో జరిచేయడం జరిగింది రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ వాసులు వెల్లడించారు మంగళవారం హనుమాన్ నగర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డి బాలమ్మ పి సునీత కే లక్ష్మీ ఎస్ రాజమ్మ తదితరులు మాట్లాడుతూ ... 70 సంవత్సరాలుగా హనుమాన్ నగర్ సర్వే నంబర్ 311,12 ప్రాంతంలో తమ తమ కుటుంబ సభ్యులుము నివసిస్తునాం ఇప్పటికీ నాలుగవ తరం ప్రస్తుతం ఈ ఇళ్లలో నివాసం ఉంటున్నట్టు తెలిపారు. నాడు పంచాయతీగా ఉన్న సమయంలో తమ తాతలు ఇల్లు కట్టుకునేందుకు అనుమతి తీసుకుని ఇంటి నంబర్లను తీసుకున్నారని తెలిపారు. ఇంటికి ప్రతి సంవత్సరం ఆస్తి పనులు చెల్లిస్తున్నట్టు తెలిపారు ఇంటి నెంబర్ పైనే కరెంటు మీటర్లు తెలుపు రంగు రేషన్ కార్డులు ఆధార్ కార్డులు ఓటర్ ఐడి కార్డులు మంజూరు అయ్యాయన్నారు. ఈ పత్రాలన్నీ రికార్డు ప్రకారం గత ఐదు దశాబ్దాలుగా ఉన్నాయన్నారు. 2020 వ సంవత్సరం నుండి ఇక్కడి స్థలాలకు డిమాండ్ పెరగడంతో కొందరు కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పట్టాభూమి మదని కొందరు వచ్చారని అప్పుడు నుండి తమకు ఇబ్బందులు ప్రారంభమయ్యాయి అన్నారు గతంలో సైతం మేము హైకోర్టును ఆశ్రయించామని హైకోర్టు స్పష్టంగా ఆదేశాలిచ్చిందన్నారు. గత కొన్ని రోజులుగా సి వివేకానంద అనే వ్యక్తి తో రాజేంద్రనగర్ ఏసీపి కార్యాలయం, పోలీస్ స్టేషన్ నుండి తమకు బెదిరింపులు ఎక్కువ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇళ్లను ఖాళీ చేసి వెళ్లాలని ఆ ఇళ్లను కూల్చివేయాలని తమను బెదిరిస్తున్నారని తెలిపారు. దీంతో తాము హైకోర్టును ఆశ్రయించామని వీరితో పాటు తమను రెవిన్యూ అధికారులు రెండు మూడు రోజులకు ఒకసారి వచ్చి వేధిస్తున్నారని బోరు నా విలపించారు ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.





# విద్యుత్ బిసి ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

## విద్యుత్ సైబర్ సిటీ ఎస్ ఇ చంద్రశేఖర్, ఎస్ ఏ ఓ ఎంపీ రవికుమార్ లచే ఆవిష్కరింపజేసిన సంఘం ప్రతినిధులు

**మెహదీపట్నం, జనవరి20(ప్రభాత ఉదయం)**

టీజీ ఎస్ పీడీసీఎల్ బీసీ ఉద్యోగుల సంఘం సైబర్ సిటీ సర్కిల్ ప్రతినిధులు 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ రూపొందించిన సందర్భంగా సర్కిల్ ఎస్ ఇ చంద్రశేఖర్, ఎస్ ఏ ఓ ఎంపీ రవికుమార్, డి ఈ (టెక్నికల్) రాంబాబు, అకౌంట్స్ ఆఫీసర్ మురళీధర్ గౌడ్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ కృష్ణయ్య ల చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు హరిప్రసాద్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.







# నాణ్యమైన విద్య అందరికి అందాలి

ప్రేరణను కొనసాగించండి

పదవ తరగతి పరీక్షలకు..పక్కగా యాక్షన్ ప్లాన్

దిక్సూచి పిరియడ్ లను సమర్ధవంతం గా నిర్వహించాలి

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 20(ప్రభాత ఉదయం):**

జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో మంగళవారం విద్యాశాఖ సమీక్షా సమావేశం లో భాగం గా విజయోస్తు 2.0 నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్సి యాక్షన్ ప్లాన్, ఎస్ఎస్సి స్పెషల్ క్లాస్సెస్, ఎఫ్ఎల్ఎస్ సర్వే, దిక్సూచి ఆచరణ, ఎఫ్ఎల్ఎస్ మాక్ టెస్ట్, ఏంఈఓ ల, ఎచ్ఎం ల పాఠశాల సందర్శనలు, అభ్యాసదీపికల పంపిణి, ఎఫ్ఆర్ఎస్ హాజరు, అపార్,ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీమ్స్, ఇతర బోధన, బోధనేతర అంశాల మీద కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , అదనపు కలెక్టర్, జిల్లా విద్య శాఖ అధికారి పింకేష్ కుమార్ తో కలిసి క్షుణ్ణం గా రివ్యూ చేసారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ఈ సారి ఎస్ఎస్సి ఫలితాల్లో జిల్లా ను మొదటి స్థానంలో నిలపాలని, పీఎం పోషణ కార్యక్రమంలో మన కార్యక్రమం డేటా అప్లోడ్ చేసి ప్రథమ స్థానంలో ఉంచాలని, విద్యార్థులు ఏ ఏ విషయాల్లో వెనుకబడి ఉన్నారో వాటి మీద ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ ప్రైవేట్ లో చదువుతున్న అర్హతగల అందరికి ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ అందేలా చూడాలని ఆదేశించారు. వారం వారం బృంద సమావేశం ఏర్పాటు చేసుకొని విద్యార్థుల, పాఠశాల, జిల్లా స్థితి మెరుగు పరచాలని సూచించారు. రానున్న 40 రోజులు కీలకమని ఒక్క ఎస్ఎస్సి విద్యార్థి కూడా పాఠశాల కి గైరుహాజరు కాకూడదు అని, ఈ సారి పరీక్షల టైం టేబుల్ లో వచ్చిన సమయం ఎలా వినియోగించాలనే విషయంలో దిశానిర్దేశం చేశారు. దిక్సూచి అనే ప్రత్యేక కార్యక్రమం మన జిల్లాలో ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమమని, ఇది కేవలం పాఠశాలకు పరిమితం అయ్యే కార్యక్రమం కాదని, విద్యార్థుల మొత్తం మూర్తిమాత్వన్ని వికసించే విధంగా, సమాజంలో ప్రభావవంతమైన వ్యక్తులుగా ఎదిగేదిగా చేసేదని, ఈ పిరియడ్ లను సమర్ధవంతం గా నిర్వహించాలన్నారు. పాఠశాలలకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లను ఆహ్వానించాలని, విద్యార్థులు పాఠశాలఅభివృద్ధి లో వారిని భాగస్వామ్యం చేయాలన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం పెద్ద మొత్తం లో నిధులని కేటాయిస్తుందని, అందుకు తగ్గట్టు గా. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని.. పరిశుభ్రమైన వాతావరణం లో వంట చేయాలనీ. విద్యార్థులకు ఇబ్బంది కలిగితే సహించేది లేదని హెచ్చరించారు. అదనపు కలెక్టర్, విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా ఎఫ్ఆర్ఎస్ స్థాయి పెంచాలన్నారు. సి,డి స్థాయి లో ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, పిల్లలని ఉపాధ్యాయులను కేటాయించి మానిటరింగ్ చెయ్యాలని, సహ విద్యార్థుల సహాయం తో వెనుకబడిన విద్యార్థుల పురోగతి అయ్యేలా చూడాలన్నారు. ఎస్ఏ 2 ఫలితాలు విశ్లేషన చేస్తూ.. ఏ అంశాల్లో ఎంత మంది విద్యార్థులు వెనుకబడి వున్నారు వారి పురోగతికి ఏమి చర్యలు చేపడుతున్నారో అడిగి తెలుసుకుని తగు సూచనలు చేసారు. సమృద్ధి కార్యక్రమం లో భాగంగా ఎర్ర గొల్ల పహాడ్ గణిత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు పాల్గోని బహుమతి పొందగా.. ఈ సందర్బంగా వారిని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్బంగా ప్రతి ఉపాధ్యాయుడు అవకాశము లభించినపుడు వివిధ స్థాయిలలో తమ ప్రతిభ నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తేజస్వి , విద్యాశాఖ ఏడి సత్యనారాయణ మూర్తి , ఏఎంఓ శ్రీనివాస్, సీఎంఓ నాగరాజు, ఎసిజి రవి కుమార్, డిసిఈబి సెక్రటరీ చంద్ర భాను, ఏంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, ఆదర్శ పాఠశాలల, ఆవాస పాఠశాలల ప్రిన్సిపాల్ లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.



## శబరిమల అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని అశ్విన్‌కి అందజేసిన కుమారి మాజీ ఉప సర్పంచ్ నరేష్ రెడ్డి

**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 20 (ప్రభాత ఉదయం)**

కుమారి మాజీ ఉప సర్పంచ్ నరేష్ రెడ్డి, స్టార్ట్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్ రాజేష్ రెడ్డి డైరీ , క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ , బోథ్ నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ ముస్తఫా, ఇచ్చోడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నారాయణరెడ్డి ,బోథ్ మాజీ వైస్ ఎంపీపీ లింభాజీ ,ఇచ్చోడ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోపుల శివకుమార్ ,సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి రామ్ లక్ష్మణ్ గౌడ్ , నాయకులు పాల్గొన్నారు.



సుధీర్ రెడ్డి, మృతుడు



ప్రసన్న, నిందితురాలు

## మానసికంగా హింసిస్తున్న భర్తను చంపిన భార్య

**కూకట్ పల్లి,జనవరి 20 (ప్రభాత ఉదయం)**

మానసికంగా, శారీరకంగా హింసిస్తున్న ఓ భర్తను భార్య హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో గత నెల 24న చోటుచేసుకుంది. మృతుడి సోదరి ఫిర్యాదు మేరకు కేసులు క్షుణ్ణంగా పరిశీలించిన కూకట్ పల్లి పోలీసులు మృతుడి భార్య హంతకురాలుగా తేల్చారు. వివరాలకు వెళ్తే ..జగ్గవరపు సుధీర్ రెడ్డి (44) జగ్గవరపు బ్రహ్మజ్ఞాన ప్రసన్న భార్యాభర్తలు. సుధీర్ రెడ్డి కుటుంబం కూకట్ పల్లి లోని ఈనాడు హైట్స్ లో నివాసం ఉంటున్నారు. గత నెల 23 రాత్రి తన భర్త సుధీర్ రెడ్డిని చున్నీతో గొంతు నలిపి చంపేసి ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణలో భాగంగా పోస్టుమార్టం రిపోర్టు, సీసీ కెమెరాలు, చుట్టుపక్కల వారి సమాచారంతో భార్య ప్రసన్న భర్త సుధీర్ రెడ్డిని హత్య చేసినట్లు గుర్తించారు. ఈ మేరకు ఆమెను విచారించగా తాను చేసిన భర్త హత్యను ఒప్పుకుంది. తనను మానసికంగా ,శారీరకంగా హింసించడాన్ని భరించలేక భర్తను చున్నీతో చంపినట్లు ప్రసన్న పోలీసులకు తెలియజేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రసన్నను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.



## విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 20(ప్రభాత ఉదయం):**

జాతీయ రోడ్డు భద్రత మహాసయోత్సవాలలో భాగంగా మంగళవారం జనగామ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో లింగాల గణపురం మండలంలోని పలు స్కూల్లోని విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, ఇంటిలో నుంచి స్కూలుకు వచ్చే సమయంలో వాళ్ళ తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ ఏఎంవిఐ మహేష్ గౌడ్, హోంగార్డ్ రణధీర్, ఆయా పాఠశాల ల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**కుత్బుల్లాపూర్, జనవరి 20 (ప్రభాత ఉదయం)**




శ్రీ వాసవి కన్యాక పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు మంగళవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘంలో నిర్వహించిన వేడుకలకు సంఘం అధ్యక్షుడు పార్శి ప్రకాష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి తెరాల శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి అన్నయ్య గుప్తాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సంఘం సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**అవొప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవం లో భాగంగా మంగళవారం ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవొప) మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు వాసవి మాత చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పెంద్యాల నాగరాజు సీనియర్ నాయకులు రఘువంశీ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ కె. హరితను సన్మానించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ

**ఆసిఫాబాద్,జిల్లా ప్రతినిధి జనవరి 20( ప్రభాత ఉదయం)**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె. హరితను మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆదివాసి జిల్లాగా గుర్తింపు పొందిన కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, సంక్షేమ పథకాలు అర్హుల వరకు చేరేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఆదివాసీల జీవనోపాధి, విద్య, వైద్య సదుపాయాలు, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండ శ్యామ్, కిషన్ గౌడ్, సుధాకర్, ఇందిర, సుజియత్,మహ్మద్, బాలాజీ, తదితరులు ఉన్నారు.

## రోడ్డు గుంతలను పూడ్చిన జనగామ పోలీస్‌లు

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 20(ప్రభాత ఉదయం):**

జనగామ పట్టణంలో రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న గుంతలను (పాట్‌హోల్స్) సీఐ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై చెన్నకేశవులు పోలీసు సిబ్బందితో కలిసి మంగళవారం పుడ్చారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రమాదాలు నివారించేందుకు ఈ చర్యలు చేపట్టినట్టు సిఐ తెలిపారు.



గుంతలు పుడుస్తున్న పోలీస్ లు

## ఎన్నికల స్టంట్‌లో భాగంగా బీజేపీ కుటీల రాజకీయం చేస్తుంది

డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి

**ఫతే నగర్, జనవరి 20 (ప్రభాత ఉదయం)**



కూకట్‌పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్‌లో అభివృద్ధిపై బీజేపీ నాయకుడు కంచి మహేందర్ చేస్తున్న విమర్శలు ప్రజాస్వామికమని డివిజన్ అధ్యక్షులు బిక్షపతి అన్నారు. కంచి మహేందర్ కుటుంబ సభ్యుల స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఆయన కోరిన వెంటనే, జీహెచ్ఎంసీ కోటి రూపాయల నిధులు కేటాయించి స్మశాన వాటికను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి జరిగిన స్మశాన వాటికను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పరిశీలించారని చెప్పారు. అభివృద్ధికి ముందు ఎలా ఉందో, ఇప్పుడు ఎలా ఉందో కంచి మహేందర్ స్వయంగా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా పైప్‌లైన్ రోడ్‌లో 900 డయా డ్రైనేజీ లైన్‌తో పాటు 50 అడుగుల వెడల్పుతో సీసీ రోడ్లను దాదాపు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించామని తెలిపారు. కంచి మహేందర్ ఉదయం లేచిన దగ్గర నుంచి బయట అడుగు పెట్టే వరకు కనిపించే మౌలిక సదుపాయాలన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఏర్పాటు చేసినవేనని గుర్తించుకోవాలన్నారు. కులాలు, మతాలకు అతీతంగా, కాలనీలుఉబస్తీల మధ్య తేడా లేకుండా స్మశాన వాటికలు, రోడ్లు, డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులు చేసిన చరిత్ర ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌లదేనని పేర్కొన్నారు. పదేళ్లుగా ప్రజల్లో ఉండి, ప్రజలతో మమేకమై అభివృద్ధి చేసిన ఘనత కార్పొరేటర్‌కే దక్కుతుందన్నారు. అటువంటి కార్పొరేటర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం, దిష్టిబొమ్మ దహనాలు చేయడం వంటి చర్యలు కొనసాగితే, భవిష్యత్తులో తాము తీసుకునే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని కంచి బిక్షపతి హెచ్చరించారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి

**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 20 (ప్రభాత ఉదయం)**

సీఎం సహాయనిధి పేదల వైద్యానికి వరం లాంటిదని బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి అన్నారు. మంగళవారం నేరడిగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆదేశాల మేరకు గుడిహత్నూర్ మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు అల్లూరి పార్వతి కి 60 వేల సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకొని పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అనారోగ్యం, అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతోమందికి ఊరటనిస్తోందని తెలిపారు. బోథ్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు చేరేలా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సూచనల మేరకు గ్రామస్థాయిలో ప్రజలకు సేవలందిస్తున్నామని అన్నారు. ప్రజల కష్టాల్లో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యువ నాయకులు యండి సద్దాం పాల్గొన్నారు.



## ఖాజా నగర్ కాలనీ ప్రజా సమస్యలపై కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పాదయాత్ర

**కూకట్ పల్లి, జనవరి 20 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఖాజా నగర్ కాలనీ లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి, చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు, కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఖాజా నగర్ కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరికెపూడి గాంధీ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్ చేయించి అతి త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కొన్ని చోట్ల విద్యుత్ స్తంబాలు, విద్యుత్ లైట్లు మరియు ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఫినిసింగ్ లు నిర్మించాలని కాలనీ వాసులు తెలుపగా, కార్పొరేటర్ సంబంధిత అధికారులను అదేశించి వెంటనే విద్యుత్ కు సంబందించిన సమస్యలను పరిష్కరించాలని తెలియచేసారు. డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, కాలనీలో పెండింగ్లో ఉండి అసంపూర్తిగా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు, వీధి దీపాలు, పారిశుద్యం వంటి పెండింగ్ ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని అన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, గోపాల్, షౌకత్ అలీ మున్నా, కైసర్, ఖాజా, సుల్తాన్, ఫిరోజ్, ఎమ్.డి గౌస్, ఎస్.కె గౌస్, మెహబూబ్, నవాజ్, అక్బర్, లింగం, సుధాకర్, సత్తయ్య, రమేష్. జి.ఎచ్.ఎమ్.సి అధికారులు ఎ.ఇ యుగంధర్ రెడ్డి, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ వెంకటరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన్ మంత్రి ధన్ ధాన్య యోజన (పిఎండిడికెవై) పథకం అమలుపై సమీక్షా సమావేశం




**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 20(ప్రభాత ఉదయం):**

ప్రధాన్ మంత్రి ధన్ ధాన్య యోజన (పిఎండిడికెవై) అమలు పై కేంద్ర ప్రభుత్వం నియమించిన టెక్నికల్ ఆఫీసర్ రిషి కాంత్, ( జాయింట్ సెక్రటరీ, గవర్నమెంట్ అఫ్ ఇండియా), జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు.ఇందులో భాగంగా గతం లో రూపొందించిన 6 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) మండల స్థాయిలో లక్ష్యాల సాధనపై ) వివిధ శాఖల అధికారులతోసమీక్ష జరిపారు. పథకంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు అనగా పంటల ఉత్పాదకత పెంపొందించడం, సుస్థిర వ్యవసాయ పద్ధతుల అవలంబన, రైతులకు సులభతరంగా ఋణ సహాయం అందించడం, ప్రత్యామ్నాయ పంటల సాగు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల అభివృద్ధి , మేలైన నీటి యాజమాన్యం, వ్యవసాయ రంగంలో సాంకేతికత అభివృద్ధి గురించి చర్యలు చేపట్టాలని టెక్నికల్ ఆఫీసర్ రిషి కాంత్, ( జాయింట్ సెక్రటరీ, గవర్నమెంట్ అఫ్ ఇండియా) సూచించారు. పథకంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు అనగా. పంటల ఉత్పాదకత పెంపొందించడం, సుస్థిర వ్యవసాయ పద్ధతుల అవలంబన, రైతులకు సులభతరంగా ఋణ సహాయం అందించడం, ప్రత్యామ్నాయ పంటల సాగు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల అభివృద్ధి , మేలైన నీటి యాజమాన్యం, వ్యవసాయ రంగంలో సాంకేతికత అభివృద్ధి గురించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక, మత్స్య, మార్కెటింగ్, సహకార విభాగం, భూగర్భ జలాలు, పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖలు, నాబార్డ్ ఎజిఎం, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఇతర అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.అనంతరం పలు మండలాల్లో జరిగిన క్షేత్ర సందర్శన లో భాగం గా. నర్మెట్ట మండలానికి చెందిన ఆయిల్ ఫామ్ రైతుల క్షేత్రాలు సందర్శించి, పంట సాగు తీరు, ఉత్పత్తి, మార్కెటింగ్ సౌకర్యాల గురించి రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గుంటూరు పల్లికి చెందిన వేలంగనీ రెడ్డి కి సంబందించిన డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలించారు. అనంతరం చల్ల మల్లయ్య ఆయిల్ ఫామ్ క్షేత్రంలో రైతులతో ముఖాముఖి చర్చలో పాల్గొన్నారు. ఇవే కాకుండా లింగాల ఘన్పూర్ మండలానికి చెందిన మైలారం వెంకన్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. అదేవిధంగా పైలట్ పద్ధతిలో జిల్లాలో అమలవుతున్న యూరియా అమ్మకం విధానాన్ని ఆసక్తిగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ హైదరాబాద్ కు చెందిన డాక్టర్ శ్రీకాంత్ , జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోనీ , జిల్లా ఉద్యానవన అధికారి రవికాంత్ , రాష్ట్ర ఆయిల్ ఫెడ్ అధికారులు ప్రవీణ్ రెడ్డి , శంకర్ , ఎడిఎ వసంత సుగుణ ఇతర అధికారులు రైతులు పాల్గొన్నారు.







# శ్రీ అంజన్న బ్రహ్మోత్సవాలకు వేళాయె....!!

**నేటి నుంచి పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు**

**జనవరి 23 శుక్రవారం రాత్రి స్వామి వారి రథోత్సవం**

**బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఆలయం**

**గద్వాల జిల్లా ప్రతినిధి,జనవరి 20 (ప్రభాత ఉదయం)**

భక్తుల కోరికలు, చింతలు తీర్చే కొంగు బంగారమైన ధరూర్ మండలంలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు జనవరి 21 బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి.స్వామివారి బ్రహ్మోత్సవాలకు తెలంగాణ వాసులేకాక ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకుంటారు. వారం రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ఆలయ ధర్మకర్త సి.గిరిరావు, ఆలయ ఈఓ కవిత, ప్రధాన అర్చకులు భీంసేనా చారీ జోషి ఆధ్వర్యంలో అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి హాజరయ్యే భక్తులు స్వామి వారికి తలనీలాలు, దాసంగ నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకుంటారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, వసతి సౌకర్యం, క్యూలైన్ల ద్వారా దర్శన సౌకర్యం వంటి ఏర్పాట్లను అధికారులు చేపట్టారు.

**బ్రహ్మోత్సవాల వివరాలు**

స్వస్తిశ్రీ శాలివాహన శక 1945 శోభకృత్ నామ సం ॥ర మాఘ శుద్ధ తదియలు మొదలు శుద్ధ దశమి వరకు శ్రీ అంజనేయస్వామి వారి బ్రహ్మోత్సవములుజనవరి 21నుండి జనవరి 28 తేది వరకు కొనసాగుతాయని దేవాలయ వ్యవస్థాపక వంశీయులు గిరి రావు, ఈఓ సి.కవిత తెలిపారు. జనవరి 21న బుధవారం స్వామి వారి అంకురార్పణ ధ్వజారోహణం, జనవరి 22 గురువారం స్వామి వారి ఉపనయనం, తెప్పోత్సవం, పల్లకి సేవ, ప్రబొత్సవం, జనవరి 23న శుక్రవారం రాత్రి 10 గంటలకు రథోత్సవం, జనవరి 24న ప్రబోత్సవం, జనవరి 25న అవభృత స్నానం, 26న బీష్మాష్టమి, జనవరి 27న మధ్వనవమి, జనవవారి బుధవారం స్వామి వారి పల్లకి సేవ స్వస్తి వాచకం తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

**స్వామి వారి చరిత్ర...**

జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండలం పెద్దచింతరేవుల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి శ్రీ వ్యాసరాయల వారిచే ప్రతిష్టంపబడి శ్రీ శేషదాసుల వారిచే బాహ్య ప్రపంచానికి ఈ స్వామి దర్శన భాగ్యము కలిగినది.

శ్రీ శేషదాసుల వారి అసలు పేరు శేషగిరిరావు వీరు పెద్ద చింతరేవుల గ్రామము నుండి 10 కీ.మీ. దూరములో గల ధరూరు గ్రామము పట్వారిగా పనిచేయుచుండిరి. ఇట్టి మహ వ్యక్తికి గద్వాల సంస్థానము మహరాజు సోమ భూపాల్ గారి నుండి ఏదోక సందర్భములో అవమానము జరిగి పట్వారి పనిని త్యజించి సంసార జీవనముపై విరక్తి చెంది గద్వాల నుండి అడవి ప్రదేశము అయిన ఇప్పటి పెద్ద చింతరేవుల గ్రామమునకు మరణించవలెనని వచ్చి అక్కడ పెద్దపాముల పుట్టయందు చేయు పెట్టి దుఃఖిస్తూ నిద్రపోయేను. గాడ నిద్ర సమయములో శ్రీ ఆంజనేయస్వామి కలలో కనిపించి నేను ఈ పుట్టలో వున్నాను. పుట్టను తవ్వి తీసి నా సేవ చేయమని ఆజ్ఞాపించనైనది. మరుసటి రోజు పాముల పుట్టను తవ్వగా లోపల వున్న శ్రీ ఆంజనేయస్వామి దర్శన భాగ్యము లభించినది. ఆ రోజు నుండి స్వామి వారికి రెండు రోజులు ఉపవాసముతో సేవ చేసినాడు. రెండవరోజు రాత్రి శ్రీ ఆంజనేయస్వామి వారు పెద్ద చింతరేవుల గ్రామము నుండి 3 కీ.మీ. దూరంలో గల రేవులపల్లి గ్రామ పట్వారి అయిన తిమ్మయ్యకు కలలో కనిపించి శ్రీ శేషదాసుల వారి సేవ చేసి వారి తపస్సుకు సహకరించవలసిందిగా ఆజ్ఞాపించనైనది. స్వామి వారి ఆజ్ఞానుసారము మరుసటి రోజు పెద్ద చింతరేవుల గ్రామమునకు వచ్చి స్వామి వారికి నైవేద్యము సమర్పించి శేషదాసుల వారికి తినిపించి తాను తినుచుండేను.

కొన్ని రోజుల తరువాత పట్వారి తిమ్మయ్య గారు ప్రజల సహకారముతో స్వామి వారికి చిన్న గర్భగుడి నిర్మించినారు.

ఈ విధంగా శ్రీ వ్యాసరాయల వారిచే ప్రతిష్టంపబడిన శ్రీ స్వామి వారు శ్రీ శేషదాసుల ద్వారా ప్రజలకు దర్శన భాగ్యము కల్పించినారు ఈ స్వామి ఉగ్రమూర్తి అయిందున ఇక్కడ ప్రజలు స్వామి వారి పరిసర ప్రాంతములో సంచరించుటకు భయపడినారు. శ్రీ శేషదాసుల వారు తన తపస్సు శక్తిచే యంత్రప్రతిష్ఠ చేసి స్వామి వారిని ఉగ్రమూర్తి నుండి శాంత స్వభావమూర్తిగా మార్చినాడు. శ్రీ శేషదాసుల వారు ఇక్కడ 20 సం ॥లు కఠోర తపస్సు చేసి పండరిపురం పాండురంగస్వామి దర్శనము చేసుకోన్నారు. శేషదాసుల వారి కాల వ్యవధి (1802 నుండి 1885 వరకు). ఇట్టి ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి మొక్కులు సమర్పించుకుంటారు.

## తెలంగాణ ఎనర్జీ అకౌంట్స్ సర్వీస్ అసోసియేషన్ డైరీ

# ఆవిష్కరించిన సీఎం చీఫ్ అడ్వైజర్ వేం నరేందర్ రెడ్డి



ఎనర్జీ అకౌంట్స్ సర్వీస్ అసోసియేషన్ క్యాలెండర్ విడుదల చేస్తున్న ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి



ప్రభుత్వ చీఫ్ అడ్వైజర్ వేం నరేందర్ రెడ్డి చేతుల మీదుగా డైరీ విడుదల చేయించిన అసోసియేషన్ అధ్యక్షురాలు ఎం. తులసి నాగరాణి, చీఫ్ అడ్వైజర్ డాక్టర్ సిహెచ్ చంద్రుడు లు

**హైదరాబాద్, జనవరి 20(ప్రభాత ఉదయం)**

తెలంగాణ ఎనర్జీ అకౌంట్స్ సర్వీస్ అసోసియేషన్(టి ఈ ఏ ఎస్ ఏ) డైరీ ఆవిష్కరించిన సీఎం చీఫ్ అడ్వైజర్ వేం నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. అసోసియేషన్ నూతన సంవత్సరం 2026 డైరీ ని తెలంగాణ గౌట్ ముఖ్యమంత్రికి చీఫ్ ఫైనాన్షియల్ అడ్వైజర్ వేం నరేందర్ రెడ్డి చేతుల మీదుగా అసోసియేషన్ అధ్యక్షురాలు ఎం. తులసి నాగరాణి, చీఫ్ అడ్వైజర్ డాక్టర్ సిహెచ్ చంద్రుడు లు విడుదల చేయించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షురాలు ఎం. తులసి నాగరాణి విద్యుత్ సంస్థలో రికార్డ్ అసిస్టెంట్ నుండి సిజిఎం వరకు పనిచేస్తున్న ఉద్యోగులు అధికారుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ ఫైనాన్షియల్ అడ్వైజర్ వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ టీజీఎస్పీడీసీఎల్ ప్రతినిధులు పి శ్రీనివాస్, మురళి , ఎన్ పిడిసిఎల్ ప్రతినిధులు డి సుభాష్, సిహెచ్ రోహన్, బి బాలాజీ, కె నగేష్ పాల్గొన్నారు.



క్యాలెండర్ ను ఆవిష్కరణ చేస్తున్న డిఐఈఓ

# తెలంగాణ గేజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (475)-2026 క్యాలెండర్ ఆవిష్కరణ

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 20(ప్రభాత ఉదయం): జిల్లా కేంద్రంలోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం తెలంగాణ గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ టీజీజెఎల్ఏ -475 సంఘం ప్రతినిధులు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జితేందర్ రెడ్డిని ఇంటర్ విద్యా కార్యాలయంలో కలిసి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్ విద్యాధికారి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల అభ్యున్నతి, ఉద్యోగుల సంక్షేమం కోసం లెక్చరర్స్ పేద విద్యార్థులకు బోధన చేస్తు, ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అనేక కార్యక్రమాలు చేస్తున్నారని అభినందించారు.. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వస్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఉద్యోగులకు సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేశామని. లెక్చరర్స్ కి రావాల్సిన రెండో ఇంక్రిమెంటు కూడా ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా డి ఐ ఇ ఓ స్పందిస్తూ రెండో ఇంక్రిమెంట్ మీ హక్కని, త్వరలోనే మీకు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ సెక్రటరీ గోక గణేష్, జనగామ జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, లేడీ సెక్రటరీ సబియా బేగం, ట్రెజరీ కాపర్తి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ముక్తదీర్, తిరుమలేష్, ఇశ్రత్ భాను వరుధిని, తదితరులు పాల్గొన్నారు.




# మన తెలంగాణ దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి20(ప్రభాత ఉదయం)**

ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర గణనీయమైనదని గద్వాల సీఐ టి.శ్రీను పేర్కొన్నారు. మంగళవారం గద్వాల సీఐ కార్యాలయంలో మన తెలంగాణ దినపత్రిక 2026 సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ టి.శ్రీను మాట్లాడుతూ.. సమ సమాజ నిర్మాణంలో ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల యొక్క పాత్ర అద్వితీయమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధరూర్ ఎస్ఐ నందీకర్, జర్నలిస్ట్ చుక్క సుదర్శన్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి20(ప్రభాత ఉదయం)**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బీరొల్లి చౌరస్తా వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. గద్వాల పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గద్వాల మండలం ముల్కపల్లి గ్రామానికి చెందిన తలారి శ్రీను(45) గద్వాల నుంచి ముల్కలపల్లి వైపు వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు గద్వాల నుంచి ముల్కలపల్లి వెళ్తున్న ట్రాక్టర కింద పడి మృతి చెందాడు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్యతో పాటు కుమారుడు ఉన్నారు. గద్వాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




# మీసేవ కేంద్రాలు తనిఖీ చేసిన అధికారులు

**కేటిదొడ్డి, జనవరి 20 (ప్రభాత ఉదయం)**

కేటిదొడ్డి మండల పరిధిలోని కేటిదొడ్డి, నందిన్నె గ్రామాల్లోని మీసేవ కేంద్రాలను, శాశ్వత ఆధార్ సెంటర్ లను మంగళవారం ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ శివ అకస్మికంగా తనిఖీలు చేశారు. మీసేవ కేంద్రాల నిర్వహణ, పరిశుభ్రత, సాంకేతిక వసతులు, సిబ్బంది ప్రవర్తన, సేవల వేగం వంటి అంశాలను వారు సమగ్రంగా పరిశీలించారు. కేంద్రాలకు వచ్చే ప్రజలు సమర్పిస్తున్న దరఖాస్తులు, ముఖ్యంగా ఆదాయ ధ్రువపత్రాలు, వృత్తి ధ్రువపత్రాలు, రేషన్ కార్డులు, జనన/మరణ ధ్రువపత్రాలు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులు, వాటి ప్రాసెసింగ్ స్థితిని తనిఖీ చేశారు. మీసేవ ఆపరేటర్లు ప్రభుత్వం నిర్ణయించిన రుసుములు మాత్రమే వసూలు చేయాలని స్పష్టం చేశారు. సూచిక బోర్డులు, సేవల జాబితా, సేవలకు సంబంధించిన రుసుముల వివరాలు కేంద్రంలో స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. అధిక రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారదర్శకతతో సేవలు అందించాలనీ, ప్రతి వినియోగదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం శాశ్వత ఆధార్ సెంటర్ ను తనిఖీలు చేశారు. ఆయన వెంటా మీ సేవా కేంద్రాల నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.

## నేడు కిస్మత్‌పూర్, హిమాయత్ సాగర్‌లలో
# విద్యుత్ సరఫరాలో అంతరాయం



**బండ్లగూడ, జనవరి 20(ప్రభాత ఉదయం)**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ ఇంచార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ తెలిపారు. స్నేహిత హిల్స్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన స్నేహిత హిల్స్ ఫేస్-1,2, బ్రాడ్ వే హోటల్, స్నేహిత హిల్స్, జే ఎన్ ఎన్ ఆర్ యు యం క్వార్టర్స్, పెబెల్ సిటీ ప్రాంతాలలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు, పీరంచెరు విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన షాదన్ మెడికల్ కాలేజ్, షాదన్ ఇంజనీరింగ్ క్యాంపస్, పీరంచెరు విలేజ్, వాసంతి ఆనంది అపార్ట్మెంట్స్, గిరిదారి అపార్ట్మెంట్స్, ఎంపైర్ ఈసింగ్ నియా విల్లాస్, పి అండ్ టి కాలనీ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన అక్బర్ కాలనీ, సబితా ఇంద్రారెడ్డి నగర్, పీరంచెర్ ఓల్డ్ విలేజ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందన్నారు.

**కిస్మత్ పూర్ లో...**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం బుధవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని రాక్ చర్చ్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీ సాయి కాలనీ, గవర్నమెంట్ స్కూల్, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎన్ఆర్ఐ టౌన్షిప్, రాధా రియాలిటీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓం నగర్ కాలనీ, ఎస్ ఎం ఎంక్లేవ్ 1,2, సిఎల్ విల్లాస్, పూజా విల్లా, రాక్ చర్చ్, క్రిత్తి విల్లాస్, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు డిఫెన్స్ కాలనీ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆర్వీ నిర్మాణ్, ట్రంప్ విల్ల, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రామ్ కి విల్లా, ఖాదర్ ఎన్నారై, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జేఎన్ఎన్యూఆర్ఎం ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన బ్యాంక్ కాలనీ, గాయత్రీ నగర్, యాదవ మిత్ర కాలనీ, భారతి నగర్, సాయిబాబా నగర్, ప్రశాంత్ నగర్ కాలనీ, బృందావన్ కాలనీ, వినాయక్ నగర్ కాలనీ కాలనీ, పాత గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలు, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యాపీఠం ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సరస్వతి విద్యాపీఠం, భవాని కాలనీ, శ్రీ రి ఎంక్లేవ్, శ్రీనివాసన్ ఎంక్లేవ్, ధాత్రి లేఅవుట్, ఆనంద నగర్, కృష్ణానగర్, శివాజీ యూత్ బిల్డింగ్, బండ్లగూడ జాగిర్, పోచమ్మ టెంపుల్, వికాస్ నగర్, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బండ్లగూడ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆరే మైసమ్మ ప్రధాన రహదారి, కాళికా నగర్, ఎన్ ఎఫ్ సి కాలనీ, మల్లికార్జున నగర్, ఆదర్శనగర్ రోడ్ 1,5, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రీ నగర్, వికాస్ నగర్, ద్వారకా నగర్, యాదవ మిత్ర కాలనీ, శిరిడి సాయిబాబా కాలనీ, ప్రశాంత్ కాలనీ, ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్, భారతీనగర్, ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎల్వీ ప్రసాద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కేటీటి కాలనీ, శ్రీ బాలాజీ ఎంక్లేవ్, రాజా క్షేత్ర, గిరిదారి, గిరిదారి విష్ణ, దర్గా కలుస్తాం, ఎల్వీ ప్రసాద్, కీర్తి విల్లాస్, నమః మ్యాప్ కన్స్ట్రక్షన్, 80 యార్డ్స్, 60 యార్డ్స్, కిస్మత్ పూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కిస్మత్పూర్, రాఘవేంద్ర కాలనీ, శివ సాయి కాలనీ, బాబమ్మ కాలనీ, మైత్రి కాలనీ, వినాయక్ నగర్, మారుతి కాలనీ, ఎస్సీ బస్తి, శ్రీకృష్ణ కాలనీ, విల్లా గ్రీన్, ఆద్య విల్లా, ఓ యెన్ ఎక్స్ విల్లాస్, గృహ శిల్పి, గిరిదారి అపార్ట్మెంట్, హనుమాన్ టెంపుల్, ప్రెస్టేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు డాన్ బెస్కో ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మీ చల్ కాలనీ, వినాయక నగర్, డిడి కాలనీ, కాళీ మందిర్, ఎన్ఎఫ్సీ కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయ నగర్, అరుణోదయ నగర్, సంధ్యా నగర్, జి ఆర్ నగర్, మాచన్నపల్లి ఎంక్లేవ్, ధహత్రి ఎంక్లేవ్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గల ప్రాంతాలైన శ్రీనివాసం ఎంక్లేవ్, ఆనంద్ నగర్, అశోక్ విహార్, సైబర్ శాంతి, పలాసియో విల్లాస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# ప్రజలను సన్మార్గంలో నడిపిన గొప్ప తాత్వికవేత్త వీరబ్రహ్మేంద్ర స్వామి: పరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( చిల్కానగర్ డివిజన్ ) జనవరి 20 ( ప్రభాత ఉదయం):-**

ప్రజలను సన్మార్గంలో నడిపిన గొప్ప తాత్విక వేత్త వీరబ్రహ్మేంద్ర స్వామి అని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ బ్రహ్మంగారి గుట్ట, పై స్వామివారి కల్యాణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను సన్మార్గంలో నడిపిన గొప్ప సాత్వికవేత్త వీరబ్రహ్మేంద్ర స్వామి అని అన్నారు. వీరబ్రహ్మేంద్ర స్వామి రచించిన కాలజ్ఞానంతో ప్రజలకు మంచి చెడులతో పాటు ధర్మాధర్మాల మధ్య తేడా తెలియజేసే గ్రంథంగా ప్రసిద్ధి చెందిందని అన్నారు. సుబ్రహ్మణ్య స్వామి ప్రజల భవిష్యత్తు చెప్పినవాడు కాదు, ప్రజలను మంచి మార్గంలో నడిపించిన మార్గదర్శకంగా నిలిచాడని గుర్తు చేశారు. ఆయన బోధనలు నేటికీ మన జీవితాలకు మార్గదర్శకంగా ఉన్నాయి. నిజాయితీగా జీవించడం, ఇతరులకు సహాయం చేయడం, భక్తి తో పాటు క్రమశిక్షణతో ఉండడం ఇవే స్వామి చూపిన ముఖ్యమైన మార్గాలు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి బాలరాజ్, ఆగంరెడ్డి, అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, నారోజు రాధాకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు, ఉపాధ్యక్షులు గండికోట గణేష్, బీసీ సెల్ అధ్యక్షులు దండుగుల శంకర్, సౌదారపు శివ, జగదీష్ ముదిరాజ్, డేవిడ్, కిరణ్, ఫహీం, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు రెండో రోజు విశేష స్పందన

## వినూత్న ఆవిష్కరణలతో విద్యార్థులను ఆకట్టుకున్న ప్రాజెక్టులు





**పటాన్ చెరు,జనవరి 20 (ప్రభాత ఉదయం):**

కొల్లూరు క్యాంపస్‌లోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో జనవరి 19 నుండి 23 వరకు నిర్వహిస్తున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ఉ2026 రెండో రోజు కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. రెండో రోజు నిర్వహించిన వివిధ కార్యక్రమాలు, సింపోజియం,చర్చా వేదికలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సైన్స్ ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లు వినూత్న ఆలోచనలతో, శాస్త్రీయ దృష్టి కోణంతో రూపొందించబడ్డాయని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన నికితా నాయక్ తెలిపారు. విద్యార్థుల సృజనాత్మకతకు, ఆవిష్కరణల ప్రతిభకు ఈ ఫెయిర్ అద్భుత వేదికగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు. రెండో రోజున తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 18 వేలకు పైగా విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై సైన్స్ ఫెయిర్ స్టాళ్లను సందర్శించారు. ప్రదర్శించిన ప్రయోగాలు, నమూనాలు, ఆవిష్కరణల ద్వారా విద్యార్థులు శాస్త్ర సాంకేతికత పై అవగాహన పెంచుకున్నారు. కోడి వ్యర్థాలను (చికెన్ వ్యస్ట్) ఉపయోగించి చేపలకు ఆహారంగా మార్చే వ్యవసాయ విధానాన్ని, ఆపై చేపల వ్యర్థాలను నైట్రిఫికేషన్ ప్రక్రియ ద్వారా మొక్కలకు ఆహారంగా మార్చే విధానాన్ని సీఎమ్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన దీక్షిత వివరించారు. ఈ ప్రాజెక్ట్ సస్టైనబుల్ అగ్రికల్చర్‌కు చక్కటి ఉదాహరణగా నిలిచింది.అలాగే అగ్రి రోబోట్, ఇంటిగ్రేటెడ్ సస్టైనబుల్ అగ్రికల్చర్, లూనార్ ఫార్మింగ్, ఎక్స్‌ప్లోరర్ రోవర్ వంటి ప్రాజెక్టులు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జెడ్పీహెచ్ఎస్ (గర్ల్స్), పటాన్‌చెరు కు చెందిన హెచ్. ఎం అర్చనా మాట్లాడుతూ, ఇంతటి అద్భుతమైన,విద్యాపరమైన ప్రయోగాలను చూడడం ఎంతో ఉత్సాహాన్నిచ్చిందని, తన స్వంత ప్రయోగాన్ని ప్రదర్శించేందుకు అవసరమైన జ్ఞానం ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా పొందానని తెలిపారు.రోజంతా సైన్స్ ఫెయిర్ ప్రాంగణంలో సందర్శకుల రద్దీ కొనసాగింది. తమిళనాడు నుంచి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, సైన్స్ ఫెయిర్లు పిల్లల్లో జిజ్ఞాసను రేకెత్తించి, తరగతి గది అభ్యాసాన్ని వాస్తవ ప్రపంచంతో అనుసంధానం చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతికత పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ, భవిష్యత్తు శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలను తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతోందని నిర్వాహకులు తెలిపారు.



## ఆలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం
### నీలం మధు ముదిరాజ్
**లక్డారం అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణ పనులను పరిశీలించిన మధు**

**పటాన్ చెరు,జనవరి 20 (ప్రభాత ఉదయం):**

పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని నూతన దేవాలయాల నిర్మాణానికి, పురాతన దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నానని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.మంగళవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్డారంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ స్లాబ్ పనులను ఆయన పరిశీలించారు.అంతకుముందు కొబ్బరికాయ కొట్టి స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల నిర్మాణాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని తెలిపారు. హరిహర సుతుడు అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం లక్డారంలో చేపట్టడం సంతోషకరమన్నారు. ఇప్పటికే తనవంతుగా సహాయంగా ఆలయ నిర్మాణం కోసం విరాళం ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆలయ నిర్మాణానికి చొరవ తీసుకున్న ఆలయ కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అమడబాకుల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆభరణాల పాదయాత్ర
**కొత్తకోట నుంచి అమడబాకుల వరకు డప్పులతో భక్తుల భారీ ర్యాలీ**

**ఆంధ్రాబ్యాంకు లాకర్ల నుంచి స్వామి ఆభరణాల తరలింపు కార్యక్రమం**

**కొత్తకోట జనవరి 20( ప్రభాత ఉదయం)**

వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండల పరిధిలో గల అమడబాకుల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభు కళ్యాణ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం స్వామివారి ఆభరణాల తరలింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కొత్తకోట మండల కేంద్రంలో ఉన్న ఆంధ్రా బ్యాంక్ లాకర్ల నుంచి సర్పంచ్ గాయత్రి అనిల్ కుమార్ యాదవ్, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బ్యాంకు అధికారులు స్వామివారి ఆభరణాలను అందజేశారు. అనంతరం బ్యాంకులో ప్రత్యేక పూజలు నిర్వహించారు.బాణసంచా, డప్పు వాయిద్యాలు, భక్తి కీర్తనల మధ్య భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కొత్తకోట నుంచి అమడబాకుల వరకు పాదయాత్రగా గ్రామానికి తరలివెళ్లారు.బుధవారం స్వామివారికి ఆభరణాల అలంకరణ, అంకురార్పణ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 21 నుంచి 27వ తేదీ వరకు బ్రహ్మోత్సవాల సందర్భంగా పలు భక్తి కార్యక్రమాలు జరగనున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు విజయ రెడ్డి, ఉపాధ్యక్షులు సుందర్ రెడ్డి, వామన్ గౌడ్, కొల్లంపల్లి యాదవ్, మంగలి శంకర్, మాజీ ఎంపీటీసీ శేషిరెడ్డి, ప్రకాష్ శెట్టి, సురేందర్ చారి, మాలతి, శ్రీనివాసులు, సుదర్శన్ రెడ్డి, కావలి వెంకటయ్య, జ్ఞానేశ్వర్, జనార్ధన్, చింపిరి శ్రీనివాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఇస్నాపూర్ గ్రామ మాజీ వార్డ్ సభ్యులు, నాయకులు
**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరు,జనవరి 20 (ప్రభాత ఉదయం):**

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ వార్డ్ సభ్యులు నారాయణ దాసు, సంపత్ రెడ్డిలతో పాటు నాయకులు మన్నె రాఘవేందర్, కంజర్ల సాయి, వెంకటేష్ నాయక్ మరియు వారి అనుచరులతో కలిసి సుమారు 50 మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో ఈ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ లోకి పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అనేక మంది నేతలు చేయబోతున్నారని ఈ సందర్భంగా ఆయన చెప్పారు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608